


TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

తెలంగాణ

# శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 163 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | సోమవారం 18 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## 'కాళేశ్వరం' లేకున్నా వరి దిగుబడి పెరిగింది

# ఇది తెలంగాణ రైతుల ఘనత



- వరి ఉత్పత్తిలో చరిత్ర సృష్టించిన తెలంగాణ
- కాళేశ్వరంతో సంబంధం లేకుండా రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందన్న రేవంత్

**శాసనసభ / హైదరాబాద్ :** దేశంలోనే వరి సాగు, ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. పంజాబ్ ను అధిగమించి చరిత్ర సృష్టించింది. వానాకాలం సీజన్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా 66.77 లక్షల విస్తీర్ణంలో వరిసాగు జరిగింది. ఏకంగా 153 లక్షల టన్నుల వరి ఉత్పత్తి జరిగింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరిసాగు పెరిగిందన్న బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కుంగి, నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకపోయినా... ఎన్డీఎస్ఏ సూచన మేరకు అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ చేయకపోయినా... కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండింది. ఇది తెలంగాణ రైతుల ఘనత. వారి శ్రమ, చెమట, కష్టం ఫలితం. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణం. ఈ ఘనత సాధించిన ప్రతి రైతు సోదరుడికి హృదయపూర్వక అభినందనలు" అని రేవంత్ ట్వీట్ చేశారు.

# 'చెప్పులు' గుర్తు

## 'చెప్పులను నిషేధించండి'



- ఎన్నికల అధికారికి చేసిన విజ్ఞప్తి
- "పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు, అధికారులు చెప్పులు ధరించి వస్తే.. అది నిబంధనల ఉల్లంఘనే అవుతుంది.
- పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో చెప్పులను నిషేధించాలి

మిగతా »»3లో

## ఢిల్లీకి చేరుకున్న లగచర్ల బాధితులు..

## నేడు జాతీయ ఎస్సీ,ఎస్టీ

# కమిషన్‌కు ఫిర్యాదు

3



## తెలంగాణలో కొత్తగా

# ఈవీ పాలసీ..

## ఈ రోజు నుంచి అమలులోకి

3



- విద్యుత్ ఆధారిత వాహనాలకు సంబంధించిన కొత్త పాలసీకి రూపకల్పన
- ఈవీలకు 100 శాతం పన్ను మినహాయింపు
- రిజిస్ట్రేషన్ ఫీజు కూడా మినహాయింపు ఉంటుందన్న పొన్నం ప్రభాకర్

## నిజం బయటకు వస్తోంది

### 'ది సబర్మతి రిపోర్ట్'పై ప్రధాని మోదీ ప్రశంసలు



3

**ఢిల్లీ / శాసనసభ :** గుజరాత్ అల్లర్లు, గోద్రా రైలు దహన కాండను ఆధారంగా చేసుకుని తెరకెక్కిన 'ది సబర్మతి రిపోర్ట్' పై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసల వర్షం కురిపించారు. నిజాలు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. "కల్పిత కథనాలు పరిమిత కాలమే కొనసాగుతాయి. సామాన్యులకు కూడా అర్థమయ్యే రీతిలో వాస్తవాలు వెలుగులోకి వస్తున్నందుకు సంతోషంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు.

### తెలంగాణలో భూసేకరణ ఎందుకు అడ్డుకోలేకపోయింది..

## రాహుల్ గాంధీపై కేటీఆర్ సీరియస్

**శాసనసభ/హైదరాబాద్ :** లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ.. మీరు భూసేకరణ వ్యతిరేక స్వరం వినిపిస్తే ఏం లాభమని ప్రశ్నించారు. అదానీ-అంబానీలపై విరుచుకుపడితే ఏం లాభమని నిలదీశారు. దేశవ్యాప్తంగా భూసేకరణపై మీ రణ గర్జన తెలంగాణలో భూసేకరణను ఎందుకు అడ్డుకోలేకపోయిందని కేటీఆర్ నిలదీశారు.



మిగతా »»3లో

## కిషన్ రెడ్డి మూసీ నిద్ర

# ఫొటోషూట్ కోసమే:

## తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

3లో



- అధికార కాంగ్రెస్... విపక్ష బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మూసీ వార్
- మూసీ నిద్ర చేపట్టిన బీజేపీ నేతలు,ఓ బస్తీలో కిషన్ రెడ్డి మూసీ నిద్ర
- ఒక్క రోజు నిద్రతో ఏం సాధించారన్న మహేశ్ కుమార్ గౌడ్

# భయానక పరిస్థితుల్లో

## మూసీ పరివాహక ప్రజలు

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి





- అక్కడి ప్రజలు భయానక పరిస్థితుల్లో ఉన్నారని
- సుమారు 10 మంది గుండె పోటుతో మృతి చెందారని
- మూసీకి.. కృష్ణా, గోదావరి జలాలు ఎలా తెస్తారో చెప్పాలన్నారు
- మూసీ సుందరీకరణకు భాజపా వ్యతిరేకం కాదని
- మూసీలోకి మురికి నీరు రాకూడదంటే రూ.వేల కోట్లు కావాలన్నారు
- ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు

3లో

## సీఎం మాటలు కోటలు దాటుతున్నా..

## చేతలు మాత్రం గడప దాటడం లేదు..

# రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు

**శాసనసభ/హైదరాబాద్:** తెలంగాణ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు, ఆత్మహత్యలతో మరణ మృదంగం మోగుతున్నదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. గురుకులాల్లో విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నా.. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు.

3లో



# రెండు రోజులు కనపడకుంటే ఇంత రాద్ధాంతం చేయాలా..



**శాసనసభ / హైదరాబాద్ :** కాళ్ళ నొప్పితో రెండు రోజులు కనపడలేదు దానికి ఇంత రాద్ధాంతం చేయాలా అని బీఆర్ఎస్ శ్రేణులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. లేచినా, పడుకున్నా..బీఆర్ఎస్ నేతలకు నేనే గుర్తుకువస్తున్నా.. అందుకే బీఆర్ఎస్ సంగతి చెబుతామని వచ్చానని తెలిపారు. కలెక్టర్ పై దాడి అనేది దారుణం అన్నారు. రైతులు కలెక్టర్ పై దాడి చేయలేదని స్పష్టం చేశారు. ఈ దాడి వెనుక కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ఉన్నారని కాంగ్రెస్ చెప్పింది.. అయిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శం అన్నారు. కేటీఆర్ నక్క వినయం ప్రదర్శించి అన్ని ఛానెళ్లను కేటీఆర్ ఇంటర్వ్యూ ఇచ్చారన్నారు. కేసీఆర్ కొడుకు నటసార్వభౌముడన్నారు. ఢిల్లీకి పోయి ఇద్దరు ఒక్కటయ్యారని మండిపడ్డారు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ హైకమాండ్ ని కలిశారని కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుని ఇలానే నీరు గార్చారని గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ అనేది సిరిసిల్ల కేంద్రంగా జరిగిందని తెలిపారు. కేటీఆర్ కి తెలియకుండా ఇది జరుగుతుందా? అని ప్రశ్నించారు. అప్పుడు, ఇప్పుడు సీఎం కేటీఆరే అన్నారు. దీపావళి బాంబులు ఎక్కడికి పోయాయి అని ప్రశ్నించారు.ఈ ఫార్ములా కేసు, ధరణి కేసు, జన్వాడ ఫామ్ హౌస్ కేసు, డ్రగ్స్ కేసు ఇవన్నీ ఎక్కడికి పోయాయన్నారు. జనాలని, మీడియాని కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్ళు పిచోళ్ళు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణకి ఇద్దరు ముఖ్యమంత్రులు ఒకటి రేవంత్ రెడ్డి, రెండు కేటీఆర్ అన్నారు. కేటీఆర్ కి బండి సంజయ్ సవాల్ చేశారు. రేవంత్ కుటుంబానికి, కేసీఆర్ కుటుంబానికి సంబంధం లేదని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అన్నారు. నేను నిరూపిస్తా%ొా%మీరు రేడినా అన్నారు. తెలంగాణలో ఆర్కే పాలన నడుస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి నాటకాలు ఆడుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీని తెలంగాణలో బ్యాన్ చేయాలన్నారు. విధ్వంసాలు చేసి ఎదో రకంగా తెలంగాణలో అధికారంలో రావాలని బీజేపీ చూస్తోందన్నారు. లగచర్ల విషయంలోనూ బీఆర్ఎస్ ఇదే చేసిందన్నారు. చేతగాని ముఖ్యమంత్రి ఉన్నందుకు ఇలా జరుగుతుందన్నారు. మూసీ ప్రక్షాలనకు మేం వ్యతిరేకం కాదన్నారు.కానీ మూసీ పేరుతో లక్షల కోట్లు దోచుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు..దీనికి మేం వ్యతిరేకం అన్నాఉ. పేదల ఇండ్లు కూల్చవద్దు అని మేం డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవిపై బండి మాట్లాడుతూ.. నేను కేంద్ర మంత్రిని నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం లేదన్నారు. బీజేపీ సభ్యత్వం గతంలో కంటే ఎక్కువగా అయ్యిందన్నారు. ధాన్యం కొనుగోలు చేయట్లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు టార్గెట్ పెట్టుకుందని తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనకపోవడంతో దళారులకు తక్కువ ధరకు రైతులు అమ్ముకున్నారన్నారు. ఎన్నికల సమయంలో ధాన్యానికి 500 బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకే అని అంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వం ప్లాన్ ప్రకారం కొనుగోళ్లు ఆలస్యం చేస్తుందన్నారు. ఒక 50 శాతం మందికే బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు.రైతులు ఇబ్బందులు పడుతుంటే ధాన్యం సజావుగా కొనసాగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు సజావుగా సాగితే ముక్కు నేలకు రాస్తా మీరు రేడినా అని ప్రభుత్వానికి బండి సంజయ్ సవాల్ విసిరారు. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తారా? అని ప్రశ్నించారు. రైతు భరోసా లేదు..కౌలు రైతులకు సహాయం లేదన్నారు. రైతులకు బోనస్ లేదన్నారు.దళారి వ్యవస్థను కాంగ్రెస్ ప్రోత్సహిస్తుందన్నారు. దళారుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ తీసుకుంటుందని తెలిపారు. రైతు సమస్యను పట్టించుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. లగచర్ల ఫార్మసిటికి మేం వ్యతిరేకం కాదన్నారు. కానీ రైతులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. రైతుల గురించి ఆలోచించకుండా దౌర్జన్యం చేస్తే ఇది రాచరిక పాలనా..? అని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ కూడా ఇలానే చేసిందన్నారు. ఇది కూడా టాపిక్ డైవర్షన్ కోసమే కాంగ్రెస్, బీఆర్ఎస్ చేస్తున్నాయన్నారు.

# మూసీ నివాసితులకు భరోసాగా బీజేపీ ఉంటుంది..



**శాసనసభ / హైదరాబాద్ :** మూసీ నివాసితులకు భరోసాగా బీజేపీ ఉంటుందని బీజేపీ ఎంపీ డా. లక్ష్మణ్ అన్నారు. బీజేపీ మూసి నిద్రలో భాగంగా మలక్ పేట శాలివాహన నగర్ లో నిద్ర చేశారు.ఉదయం కార్యకర్తలతో కలిసి అల్పాహారం సేవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికైనా అప్రమత్తం అవ్వాలన్నారు. కాదని పేదలతో చెలగాటం ఆడితే మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. మూసీ నివాసితుల ఇండ్లు కూల్చే ప్రయత్నం చేస్తే.. బుల్డోజర్ లకు అడ్డం నిలబడుతామన్నారు. మూసీ ప్రక్షాళన చేయాలంటే అనేక మార్గాలు ఉన్నాయన్నారు. మూసీ నివాసాలపై ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత కాంట్రాక్టర్ల జేబులు నింపే మార్గాలు అన్వేషిస్తున్నారని మండిపడ్డారు. అందులో భాగంగానే ఈ మూసి ప్రక్షాళన అని తెలిపారు.మూసీ ప్రక్షాళన కు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. మూసీ శుద్ధీకరణ చేయాలి.. పరిశుద్ధంతో ప్రవహించి నల్గొండ, భాగ్యనగర్ ప్రజలకు ఉపశమనం కల్గించాలన్నారు. అందుకు అనేకమైన మార్గాలు ఉన్నప్పటికీ.. లక్షా యాభై వేల కోట్లతో మూసీ శుద్ధీకరణ అంటున్నారని తెలిపారు. వారసత్వంగా మూసీ నివాసితులు ఇక్కడ నివసిస్తున్నారని గుర్తుచేశారు. మూసీకి ఇరువైపులా గోడలు నిర్మించి.., ఎస్టీపీ లు ఏర్పాటు చేసి, డ్రైనేజీ వ్యవస్థను మార్చే అవకాశం ఉందన్నారు. కానీ పేదల ఇండ్లు బుల్డోజర్ల తో కూల్చి వేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు అహంకార పూరితంగా మాట్లాడడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. మీ ప్రతాపం పేదల మీదనా అని ప్రశ్నిస్తే.. బీజేపీ నీ కూడా విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రకటించిన గ్యారెంటీల విషయంలో హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. హిమాచల్ ప్రదేశ్ లో కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. అక్కడి మంత్రులే బాహాటంగా విమర్శిస్తున్నారని తెలిపారు.కర్ణాటక దీన స్థితి చూసి.. హామీలు ఇచ్చి ముందు ఒకటికి రెండుసార్లు అలోంచాలని స్వయంగా ఖర్గేనే అంటున్నాడని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తుంది.. ఇప్పుడు విజయోత్సవాలు చేస్తామని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేనికోసం ఈ విజయోత్సవాలు.. ఏం సాధించారని విజయోత్సవాలు చేస్తున్నారు. అని ప్రశ్నించారు. రైతులను నమ్మించి నట్టేట ముంచినందుకు విజయోత్సవాలు జరుపుతారా? అని మండిపడ్డారు. రైతులకు భరోసా పేరు పై 15 ఇస్తామన్నారు ఇవ్వలేదన్నారు. కౌలు రైతులకు, కూలీలకు వర్తింపజేస్తామన్నారన్నారు. కానీ ఒక్క రైతుకు కూడా భరోసా ఇవ్వలేకపోయారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని మోది 6 వేల రూపాయలు ఇస్తున్నారని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల గోడు వింటే కళ్ళల్లో నీళ్ళు వస్తున్నాయన్నారు. ఆరుగాలం కష్టపడి పండిస్తే నెలల తరబడి కొనుగోలు చేసే దిక్కు లేదన్నారు.

# మెడికల్ విద్యార్థికి గుండు కొట్టించిన అసిస్టెంట్ ప్రొఫెసర్..!




**శాసనసభ / హైదరాబాద్ :** క్రమశిక్షణ పేరుతో గుండు కొట్టించిన ఘటన ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో జరిగింది. దీనిపై అధికారులు అంతర్గత విచారణ చేపట్టారు. చర్యలు కూడా తీసుకున్నట్లు తెలిసింది.ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ మెడికోకు అసిస్టెంట్ ప్రొఫెసర్ గుండు కొట్టించాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు గోప్యంగా విచారణ చేపట్టారు. ములుగు జిల్లాకు చెందిన ఓ విద్యార్థి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఈ ఏడాది ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో చేరాడు.కళాశాల హాస్టల్లో ఉంటున్న ఈ విద్యార్థి ఈనెల 12న రాత్రి చైనీస్ స్టైల్లో హెయిర్ కటింగ్ చేయించుకుని వచ్చాడు. సెకండియర్ విద్యార్థులు అది బాగోలేదని చెప్పడంతో మళ్లీ వెళ్లి ట్రిమ్మింగ్ చేయించుకుని వచ్చాడు. ఆ విద్యార్థి వచ్చేసరికి హాస్టల్లో యాంటీ రాగింగ్ మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ విద్యార్థి కటింగ్ విషయాన్ని తెలుసుకుని కోపోద్రిక్తుడయ్యాడు. ఉన్నతాధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆ విద్యార్థిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బయటికి తీసుకెళ్లి సెలూన్ షాప్ లో గుండు గీయించినట్ల విద్యార్థరోపించారు.ఘటనపై విద్యార్థి కళాశాల ప్రిన్సిపాల్ కి ఫిర్యాదు చేశారు. దీనిపై కళాశాల ప్రిన్సిపాల్ త్రీ మెన్ కమిటీ విచారణ కు ఆదేశించారు. సదరు అధికారిపై చర్యలకు కూడా సిఫార్స్ చేసినట్లు తెలిసింది. అటు నల్గొండ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థినిలను ర్యాగింగ్ చేశారని ముగ్గురు వైద్య విద్యార్థులను, ఒక జూనియర్ డాక్టర్‌ను సస్పెండ్ చేశారు. అందులో రెండో సంవత్సరం విద్యార్థిని ఒక నెల, ఇద్దరు నాలుగో సంవత్సరం విద్యార్థులను ఆరు నెలలు, ఒక జూనియర్ డాక్టర్‌ను మూడు నెలలు సస్పెండ్ చేసినట్లు తెలిసింది.చాలాకాలంగా మెడికల్ కాలేజీలో విద్యార్థినిల పట్ల ర్యాగింగ్ జరుగుతున్నప్పటికీ కాలేజీ అధ్యాపక బృందం గుర్తించడంలో విఫలమైనట్లు చెబుతున్నారు. అభినవ్, మనీదీప్, బాలరాజ్, శరత్, నరేష్ జూనియర్లపై ర్యాగింగ్కు పాల్పడ్డట్లు తేలడంతో ఐదుగురిని ప్రిన్సిపల్ కాలేజీ నుండి సస్పెండ్ చేసినట్లు అధికారులు ప్రకటించారు. బాధిత విద్యార్థులు ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేయడంతో చర్యలు తీసుకున్నారు.

# ఆస్పత్రి మరుగుదొడ్డిలో నిస్సహాయస్థితిలో వృద్ధురాలు



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రభుత్వ ఆస్పత్రిలో మానవత్వం మంటగలిచింది. ఎవరి ఆదరణ లేని ఓ వృద్ధురాలు కిందపడి రోధిస్తున్నా సిబ్బంది చలించని వైనం ఆదివారం వెలుగుచూసింది.స్థానికుల వివరాల మేరకు.. ముద్దనూరు మండలం దేనేపల్లికి చెందిన వృద్ధురాలు హుస్సేన్‌బీకి ఆనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెకు ఎవరూ లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య మూడు రోజుల కిందట ఆమెను శుక్రవారం ప్రొద్దుటూరు ఆస్పత్రిలోని జీఈ వార్డులో చేర్పించాడు. శనివారం మళ్లీ చూసేందుకు రాగా హుసేన్‌బీ బెడ్‌పై కనిపించలేదు. వృద్ధురాలు మరుగు దొడ్డిలో రోధిస్తూ నిస్సహాయస్థితిలో పడి ఉంది. దీనిని చూసి ఆయన చలించిపోయాడు. ప్రభుత్వాసుపత్రికి వచ్చే అభాగ్యులను ఆదరించాలని, నిర్లక్ష్యంగా వదిలేయడం భావ్యం కాదని ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయమై ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్‌బాబు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన వారి వెంట సహాయకులు తప్పని సరిగా ఉండాలన్నారు. హుస్సేన్‌బీని జీఈ వార్డులో చేర్పించగా సిబ్బంది వైద్యం అందిస్తున్నారన్నారు. నడవలేని స్థితిలో ఉన్న వారిని కొందరు వదలి వెళ్తున్నారని, వారి వెంట ఎవరో ఒకరు ఉండాలని తెలిపారు.

# మూసీ బాధితుల ఆక్రందనలు ఇప్పుడు గుర్తొచ్చాయా?'



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రక్షణ కవచంగా కమలదళం వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.దోస్తును కాపాడేం దుకు చీకటి రాజకీయం చేస్తున్నారని విమర్శించా రు.ఈ మేరకు కేటీఆర్ ఆదివారం 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్–బీజేపీలపై మండిపడ్డారు.' వారెవా తోడు దొంగల నాటకం. కిషన్ రెడ్డి గారూ.. ఇప్పుడు మూసీ బాధితుల ఆక్రందనలు గుర్తొచ్చాయా?,లగచర్ల ఘటన డైవర్షన్ కోసం కాదా మీ మూసీ నిద్ర?,హైడ్రాను మొదట స్వాగతించింది మీరైతే..బుల్డోజర్‌లను అడ్డుకుంటామన్నది మేము!, రేవంత్‌ను మొదటి అభినందించింది మీరైతే.. మూసీ బాధితులకు భరోసానిచ్చింది మేము. అకస్మాత్తుగా మూసీ బాధితులు గుర్తుకు రావడానికి వెనుకున్న మతలబేంటి?, ఎవరిని కాపాడటం కోసం? ఎవరిని ముంచడం కోసం? మరెవరిని వంచించడం కోసం?, రేవంత్‌ను కాపాడటం కోసమే ఈ డైవర్షన్ డ్రామాలు. లగచర్ల రైతులకు తెలంగాణ బీజేపీ పంగానామాలు.. మీ పాలి'ట్రిక్స్' ను గమనిస్తోంది తెలంగాణ..ఆట కట్టిస్తుంది సరైన వేళ' అంటూ ట్వీట్ చేశారు.

## మూసీ నిద్రకు ఆలౌట్లు,మస్కిటో కాయిల్స్ అవసరమా?:



**శాసనసభ / హైదరాబాద్ :** పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుని బీజేపీ నాయకులు మూసీ నిద్ర కార్యక్రమం చేశారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఈ మేరకు ఆదివారం(నవంబర్17) మీడియాతో మాట్లా డారు.'నిర్వాసితుల సమస్యలు నిజంగా తెలుసుకోవాలనుకుంటే ఆలౌట్లు,మస్కిటో కాయిల్స్ అవసరమా..? కిషన్‌రెడ్డి నిజాయితీగా నిద్రకు వెళితే మూసీ రివర్‌బెడ్‌లో నివసించే వారి కష్టాలు తెలిసేవి. కలుషితమైన నీరు,గాలి మధ్య వారంతా దుర్భర జీవితం గడుపుతున్నారు. మూసీ నిర్వాసితుల కష్టాలు తెలవాలంటే అక్కడికి వెళ్లి ఉండాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తే మహారాష్ట్రలో ఓట్లు వస్తాయని మూసీ నిద్ర ఎంచుకున్నారు. మంచి నీరు,మంచి వాతావరణం కల్పించాలని ప్రభుత్వం చూస్తోంది.ఓట్లు వేసి ఎంపీగా, ఎమ్మెల్యేలుగా గెలిచిన వారే ప్రక్షాళన అడ్డుపడుతున్నారు.గోడలు కడితే సరిపోతుంది అంటూ బీజేపీ నాయకులు అంటున్నారు.డీపీఆర్ వచ్చాక గోడలు కట్టాలో ఇంకేమైనా చెయ్యాలా అనేదానిపై సలహాలు ఇవ్వండి'అని శ్రీధర్‌బాబు సూచించారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న ప్రాథమిక సామాజిక కులగణన ఇంటింటి సర్వే.



**చెన్నారావుపేట,శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 17 :** చెన్నారావుపేట ఎల్లయ్య గూడెం గ్రామంలో కులగణన ఇంటింటి సర్వే ముమ్మరంగా కొనసాగుతోంది.ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు టి.యాకయ్య ఎల్లయ్య గూడెం మాజీ ఎంపీటీసీ భాష బోయిన లక్ష్మి వెంకటేశ్వర్లు ఇంటి వద్ద కులగణన సర్వేలో భాగంగా కావాల్సిన వివరాలు తెలుసుకొని పొందపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓరుగంటి వీరన్న, భాష బోయిన ఎల్లమ్మ,భాష బోయిన జనార్ధన్ శైలజ, ఓరుగంటి భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో చైన్ స్నాచింగ్ కలకలం.. తులసి చెట్టుకు పూజ చేస్తుండగా ఘటన..



**శాసనసభ / హైదరాబాద్ :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో చైన్ స్నాచింగ్ కలకలం రేపింది. ఓ మహిళ తెల్లవారు జామున తులసి చెట్టుకు పూజ చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులోని శాంతినగర్ కాలనీలో కార్తీక మాసం కావడంతో సోమలక్ష్మి అనే మహిళ ఉదయం లేచి ఇంటి ముందు తులసి చెట్టుకు పూజ చేస్తుంది. దీనిని గుమనించిన ఇద్దరు దుండగులు బైక్ పై వచ్చారు. ఆ కాలనీలో ఎవరూ లేరని గ్రహించారు. ఒకరు బైక్ పై కూర్చొని వుండగా.. మరొకడు పూజ చేస్తున్న సోమలక్ష్మి వద్దకు వెళ్లి మెడలోంచి పుస్తెల తాడు లక్కొని పరుగులు పెట్టారు. సోమలక్ష్మి అరుపులకు కొందరు స్థానికులు అక్కడకు వచ్చారు. అయితే దుండగులు ఇద్దరు అక్కడి నుంచి పరార్ అయ్యారు. ఇద్దరు దుండగులు ముఖం గుర్తుపట్టకుండా ఒకరు మాస్క్ వేసుకుని వుండగా, మరొకరు హెల్మెట్ పెట్టుకుని ఉన్నాడని స్థానికులు తెలిపారు. సోమలక్ష్మి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. శాంతినగర్ కాలనీకి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీ పరిశీలిస్తున్నారు. ఇద్దరు దుండగులు మాస్క్, హెల్మెట్ ధరించడంతో బైక్ నెంబర్ ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మరోవైపు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పర్కెట్ లో దొంగల హల్చల్ సృష్టించారు. రాత్రి ఆసుపత్రికి వెళ్లి వచ్చేలోపే ఇల్లు గుల్ల చేశారు. తాళం పగలగొట్టి, ఇంట్లో చొరబడి 12 తులాల బంగారం, 30 తులాల వెండి, 50 వేల నగదు తీసుకుని ఉడాయించారు. బాధితులు పోలీసులకు సమాచారంతో ఘటన వద్దకు చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రెండో రోజుకు చేరిన బీజేపీ నేతల మూసీ నిద్ర..



**శాసనసభ / హైదరాబాద్:** బీజేపీ నేతల మూసీ నిద్ర రెండో రోజుకు చేరింది. నిన్న సాయంత్రం 4 గంటల నుంచి బీజేపీ మూసీ నిద్ర మొదలైంది. మరి కాసేపట్లో ఈ కార్యక్రమం ముగియనుంది.నిన్న మూసి పరివాహక ప్రాంతాల్లో చేరుకున్న బీజేపీ నేతలు బస్తీల్లో పర్యటించారు. బస్తీ వాసుల ఇళ్లలోనే భోజనం చేసి అక్కడే నిద్ర చేశారు. మూసీ ప్రక్షాళన చేయండి%ొా% పేద ప్రజల ఇల్లు కూల్చకండి అనే డిమాండ్ తో.. సీఎం సవాల్ కు స్పందనగా బీజేపీ నేతలు మూసీ నిద్ర చేపట్టారు. మూసీ నిద్రలో భాగంగా వివిధ 20 బస్తీల్లో 20మంది ముఖ్య నేతలు బస్తీ నిద్ర చేశారు. అంబర్ పేట తులసిరామ్ నగర్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మలక్‌పేట్ శాలివాహన నగర్ లో ఎంపీ లక్ష్మణ్, ఎల్బీనగర్ లో ఈటల, రాజేంద్ర నగర్ హైదర్ షా కోట్ లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిద్ర చేశారు. అక్కడవున్న వారితో కలిసి రాత్రి భోజనం చేశారు. ఇవాళ అల్పహారం సేకరించిన అనంతరం ఈ కార్యక్రమం ముగియనుంది.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 ఏళ్ల తర్వాత నల్గొండ ప్రజలకి నీళ్లు ఇవ్వడం కాదు వెంటనే ఇవ్వాలని తెలిపారు. దీనికి ఏకైక పరిష్కారం రీటైనింగ్ వాల్ కట్టడమే అన్నారు. కాంగ్రెస్ నేతలే అంటున్నారు ఈ ప్రాజెక్ట్ అయ్యేది లేదు.. పొయ్యేది లేదని తెలిపారు. నా డీఎన్ఏ ఏందో ప్రజలకు తెలుసన్నారు. బీఆర్ఎస్ కేసీఆర్ ,కాంగ్రెస్ డీఎన్ఏ ఒక్కటే అన్నారు. ఇక్కడ ఉన్న పేద వాళ్ళ మీద నుండి బుల్డోజర్ లు ఎక్కిస్తారా? అని ప్రశ్నించారు. ఇన్ని వేల ఇళ్లు, దేవాలయాలు, ప్రార్థన మందిరాలు కూల్చుతారా? అని మండిపడ్డారు. రిటైనింగు వాల్ కట్టడం కూడా అంతా సులువు కాదన్నారు. %ఞా=% లేకుండా , నిధులు లేకుండా మూసి పునరుజ్జీవం ఎలా సాధ్యం అన్నారు. బీఆర్ఎస్ ఏమీ చేస్తుందో మాకు తెలియదన్నారు. నిజాం హయంలో కూడా రిటైనింగ్ వాల్స్ కట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం చాలా ప్రాజెక్ట్ లకు డబ్బులు ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రాజెక్ట్ లు రాష్ట్రానికి ఉంటాయన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

# 'చెప్పులు' గుర్తు 'చెప్పులను నిషేధించండి'

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం నెలకొంది. పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో అభ్యర్థులంతా ప్రచారంలో తలమునకలయ్యారు. ఈ క్రమంలోనే పరాందా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఓ స్వతంత్ర అభ్యర్థి.. ఎన్నికల అధికారికి చేసిన విజ్ఞప్తి చర్చనీయాంశమైంది. తన ఎన్నికల గుర్తు 'చెప్పులు' అని.. పోలింగ్ కేంద్రాల వద్ద వాటిని ధరించడం ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంటూ వాటిని నిషేధించాలని కోరడం గమనార్హం. ధారాశివ్ జిల్లాలోని పరాందా నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురుదాస్ శంభాజీ కాంబ్లేకు ఈసీ 'చెప్పులు' గుర్తును కేటాయించింది. ఎన్నికల కోడ్ ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద అభ్యర్థులు తమ గుర్తులను ప్రదర్శించకూడదు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఎన్నికల అధికారికి లేఖ రాశారు. "పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు, అధికారులు చెప్పులు ధరించి వస్తే.. అది నిబంధనల ఉల్లంఘనే అవుతుంది. ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో చెప్పులను నిషేధించాలి. అతిక్రమించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల ప్రక్రియ పవిత్రతను నిలబెట్టేందుకు, ఉల్లంఘనలను నివారించేందుకే ఈ అభ్యర్థన చేస్తున్నా" అని పేర్కొన్నారు. మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అధికార మహాయుతి కూటమి, ప్రతిపక్ష మహావికాస్ అఘాడీల మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. ఈ నెల 20న పోలింగ్ నిర్వహించనున్నారు. 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ఢిల్లీకి చేరుకున్న లగచర్ల బాధితులు.. నేడు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

లగచర్ల ఫార్మా బాధితులు తమ న్యాయ పోరాటాన్ని ఉధృతం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అరాచక కాండపై ఇప్పటికే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు..జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వారు ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి ఆదివారం ఉదయం వారు ఢిల్లీ వెళ్లారు. సోమవారం నాడు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలవనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్, పోలీసులపై ఫిర్యాదు చేయనున్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పెద్ద అన్నదమ్ముల అరాచకాలను, ఆ రోజు పోలీసులు, వారితోపాటు వచ్చిన కొందరు 'ప్రైవేట్ సైన్యం' వికృతంగా ప్రవర్తించిన తీరును కండ్లకు కట్టినట్టు శనివారం నాడు లగచర్ల బాధితులు హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ముందు వివరించారు. పక్కమీద పడుకున్న వారిని అలాగే పెడరెక్కలు విరిచిపట్టి, కొట్టుకుంటూ వ్యాన్లలో పడేసిన దౌర్జన్యకాండను మీడియా ఎదుట బాధితులు కన్నీటిపర్యంతమవుతూ వివరించారు.

## కిషన్ రెడ్డి మూసీ నిద్ర ఫొటోషూట్ కోసమే: తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

తెలంగాణలో అధికార కాంగ్రెస్... విపక్ష బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మూసీ వార్ జరుగుతున్న సంగతి తెలిసిందే. మూసీ సుందరీకరణ, మూసీ ప్రక్షాళన పేరిట రేవంత్ సర్కారు భారీ ప్రాజెక్టు చేపట్టగా... తీవ్రస్థాయిలో విమర్శలు, ఆరోపణలు చేస్తున్న బీజేపీ నేతలు మూసీ నిద్ర పేరిట కార్యాచరణకు తెరలేపారు. కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కూడా మూసీ పరీవాహక ప్రాంతంలోని ఓ బస్తీలో మూసీ నిద్ర చేపట్టారు. దీనిపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మూసీ ప్రాజెక్టును ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. కిషన్ రెడ్డి మూసీ నిద్ర ఫొటోషూట్ కోసమేనని విమర్శించారు. ఒక్క రోజు నిద్ర చేసి ఏం సాధించారని ప్రశ్నించారు. మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలలు ఉంటే అక్కడి ప్రజల అవస్థలు తెలుస్తాయని అన్నారు. మూసీ నది పక్కన 3 నెలలు బస చేయాలని సవాల్ చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. తాను కూడా 3 నెలలు మూసీ పక్కనే బస చేస్తానని తెలిపారు. మూసీ ప్రజలు అనారోగ్యాల పాలవుతుండడం విపక్ష నేతలకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో గ్రాఫ్ పడిపోయినప్పుడు మాత్రమే కిషన్ రెడ్డి బయటికి వస్తారని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ను కాపాడేందుకు కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

## నిజం బయటకు వస్తోంది: 'ది సబర్మతి రిపోర్ట్'పై ప్రధాని మోదీ ప్రశంసలు

ఈ సినిమాని ఉద్దేశించి ఒక నెటిజన్ పెట్టిన పోస్ట్‌పై ప్రధాని ఈ విధంగా స్పందించారు. 2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లు, గోద్రా రైలు దహన కాండ దేశాన్ని కలచివేసిన విషయం తెలిసిందే. ఆ ఏడాది ఫిబ్రవరి 27న పంచమహాల్ జిల్లాలోని గోద్రా పట్టణంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్‌కు కొందరు దుండగులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో 59 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. దీనిని ఆధారంగా చేసుకుని బాలీవుడ్ దర్శకుడు ధీరజ్ సర్నా 'ది సబర్మతి రిపోర్ట్' సినిమా తెరకెక్కించారు. విక్రాంత్ మాస్సే, రాశీఖన్నా ప్రధాన పాత్రల్లో నటించారు. రిధి డోగ్రా కీలక పాత్ర పోషించారు. నవంబర్ 15న ఇది విడుదలైంది. ఈ నేపథ్యంలోనే దీనిని ఉద్దేశించి ఒక నెటిజన్ 'ఎక్స్' పోస్ట్ పెట్టాడు. ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని తప్పక చూడాలని పేర్కొన్నాడు. సున్నితమైన అంశాన్ని దర్శకుడు చాలా చక్కగా చూపించారన్నాడు. ఒక నాయకుడి గొప్పతనానికి భంగం కలిగించే విధంగా కొన్ని మంది వ్యక్తులు కావాలని దీనిని ఆ రోజుల్లో రాజకీయం చేశారని పేర్కొన్నాడు. దీనిపై మోదీ స్పందించారు.

## తెలంగాణలో కొత్తగా ఈవీ పాలసీ.. ఈ రోజు నుంచి అమలులోకి

తెలంగాణలో విద్యుత్ వాహనాలకు సంబంధించి నూతన పాలసీ తీసుకువచ్చారు. ఆ కొత్త ఈవీ పాలసీ రేపటి (నవంబరు 18) నుంచే అమలు కానుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు ఈ కొత్త ఈవీ పాలసీ ఉపకరిస్తుందని తెలిపారు. ఢిల్లీ తరహాలో వాయు కాలుష్యం పరిస్థితులు హైదరాబాదులో ఏర్పడకూడదన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు విద్యుత్ ఆధారిత వాహనాలు ఉపయోగించడం ద్వారా కాలుష్యం తగ్గుతుందని అన్నారు. తాజా ఈవీ పాలసీ ప్రకారం... ఫోర్ వీలర్ ఈవీలు, టూ వీలర్ ఈవీలు, కమర్షియల్ ఈవీలకు 100 శాతం పన్ను మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. అంతేకాకుండా... రిజిస్ట్రేషన్ ఫీజు కూడా మినహాయింపు ఇస్తున్నామని చెప్పారు.

## సామాన్యుడి బతుకు.. పెనం నుంచి పొయ్యిలోకి..



**శాసనసభ/హైదరాబాద్ :** వాతావరణ మార్పులు, తగ్గిన పంటల దిగుబడులు, అంతర్జాతీయంగా మారిన పరిస్థితులు... సామాన్యుల వంటింటిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. నిత్యం వినియోగించే బియ్యం, పప్పులు, నూనెలు, కూరగాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. ఏమాత్రం తగ్గకుండా పెరుగుతున్న ధరలతో సామాన్యుడు ఏం కొనేటట్లు లేదని.. ఏం తినేటట్లు లేదని వాపోతున్నాడు. దేశవ్యాప్తంగా 14 నెలల గరిష్టానికి నిత్యావసరాల ధరలు చేరుకున్నాయని ఇటీవలే కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ స్పష్టం చేసింది. దేశంలో 70 రకాల పంటల సాగుకు అవకాశం ఉన్నప్పటికీ, కేవలం 20 నుంచి 25 రకాల పంటలనే ఎక్కువగా సాగు చేస్తున్నట్లు భారత వ్యవసాయ శాఖ గుర్తించింది. అందులో కొన్ని పంటలు కొన్ని రాష్ట్రాలకే పరిమితం కావడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆయా వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇలా దేశంలో గత పదేళ్లలో 22 రకాల సరుకుల ధరలు గణనీయంగా పెరిగినట్లు ప్రభుత్వం లెక్కలు వేసింది. మొత్తమ్మీద సగటు వినియోగదారుడు వెచ్చాల కోసం భారీగా వెచ్చించాల్సిన పరిస్థితి. కాగా, డిసెంబర్ 6న రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణంపై సమీక్షించనుందని, ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది. ఈ నిర్ణయంతో సామాన్యులకు కొంతమేర ఊరట దక్కుతుందని ఆశిస్తున్నారు. **బియ్యం ధరలకు రెక్కలు** బాస్మతీయేతర తెల్లబియ్యంపై ఎగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం నెలరోజుల క్రితం రద్దు చేసింది. అలాగే పారా బాయిల్డ్ బియ్యంపై ఎగుమతి సుంకాన్ని 20 నుంచి 10 శాతానికి తగ్గించింది. ఆంక్షలు ఎత్తివేయడంతో దేశం నుంచి బియ్యం ఎగుమతులు పెరిగాయి. విదేశాలకు ఎగుమతి అవుతున్న తెల్ల బియ్యం, పారా బాయిల్డ్ రైస్‌లో భారత్ వాటా 45 శాతం కాగా, ఇందులో తెలంగాణ, ఏపీలే కీలకం. రాష్ట్రంలో మేలు రకం బియ్యం ధరలు క్వింటాలుకు రూ.6,500 నుంచి రూ.7,500కు చేరుకున్నాయి. ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ, సోనా మసూరి, జైశ్రీరాం వంటి మేలు రకాల ముడి బియ్యం ధరలు రూ.7వేల పైనే ఉన్నాయి. స్టీమ్డ్ రైస్ క్వింటాలుకు రూ.5,000 నుంచి రూ.6,000 వరకు లభిస్తున్నాయి. మిల్లుల నుంచి కిరాణా దుకాణాలు, ప్రొవిజనల్ స్టోర్స్, భారీ మాల్స్ వరకు అన్ని చోట్ల ధరలు అటు ఇటుగా ఇలాగే ఉండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. **మండుతున్న నూనె** కేంద్ర ప్రభుత్వం ఇటీవలే క్రూడ్ పామ్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై 20 శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. అలాగే రిఫైన్ చేసిన పామాయిల్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ఇప్పటికే ఉన్న 12.5 శాతం సుంకాన్ని 32.5 శాతానికి పెంచింది. దీంతో మార్కెట్‌లో రూ.90 లోపు లభించే లీటర్ పామాయిల్ రూ.130 వరకు చేరుకోగా, సన్‌ఫ్లవర్ నూనె ధరలు రూ.135 నుంచి రూ.150కి చేరాయి. సుంకం పెంచని వేరుశనగ, రైస్‌బ్రాన్, కుసుమ నూనె ధరలను కూడా ఆయా ఉత్పత్తి సంస్థలు విపరీతంగా పెంచడం గమనార్హం. **కూర 'గాయాలే'..!**

అందరూ రోజూ కూరల్లో తప్పకుండా వినియోగించే టమాట, ఆలుగడ్డ, ఉల్లిగడ్డ, వెల్లుల్లి ధరలు ప్రస్తుతం ఉల్లి రూ.60 వరకు ఉండగా, టమాట ధరలు కొంత తగ్గినట్టు కనిపించినా, ఇప్పటికీ మేలు రకం రూ.50కి తక్కువ లేదు. బీట్‌రూట్ రూ.80, ముల్లంగి రూ. 72, చిక్కుడు రూ.100, వంకాయలు రకాన్ని బట్టి రూ. 70-90 వరకు విక్రయిస్తున్నారు.

## లోతు కుంటలో రోడ్డు ప్రమాదం,మహిళ మృతి

### మద్యం తాగి వాహనం నడిపిన ఓ వ్యక్తి..







**శాసనసభ/హైదరాబాద్ :** మద్యంసేవించి, వాహనంనడిపి, అనేక ప్రమాదానికి కారణం అవుతున్నారు. రోడ్డు పక్కన నడుస్తున్న వారిని ఢీ కొట్టాడు..రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులు ఎన్నినియమాలు,నిబంధనలు తీసుకువచ్చినా తాగు బోతులు మాత్రం పెడచెవిన పెట్టుతున్నారు. లోతుకుంట పరిసర ప్రాంతాల్లో చెత్త ఏరుకునే ఓ మహిళను తాగిన మైకంలో ఢీ కొట్టిన కారు. తిరుమలగిరి పోలీసు పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతుకుంట రైల్వే బ్రిడ్జి,శుభ శ్రీ ఫంక్షన్ హాల్ వద్ద చోటు చేసుకున్న ఈ ప్రమాదమే అందుకు నిలువెత్తు నిదర్శనం. లోతుకుంట పరిసర ప్రాంతాల్లో చెత్త ఏరుకునే ఓ మహిళను తాగిన మైకంలో ఢీకొట్టును కారు. బేగంపేట రసూల్ పురాకు చెందిన రాజు ముదిరాజ్ కారునడిపేందుకు ఏ.మారుతి అనే వ్యక్తిని సాయంతో తన ఏపీ 29 ఏఎల్ 6554 కార్ లో బొల్లారంలో ఓ శుభకార్యం కు బయలు దేరారు. మార్గం మధ్యలో లోతుకుంట బ్రిడ్జి వద్ద కు చేరగానే వాహనం స్థానికంగా చెత్త ఏరుకునే ఓ మహిళ అటుగా నడుచుకుంటూ వెళుతున్న వృధా మహిళ సుమారు(70)ను వేగంతో ఢీ కొట్టటం తో పాటు ఇతర వాహనదారులను కూడా ఢీ కొట్టాడు. దీనితో ఆ మహిళ తీవ్ర గాయలపాలై స్పృహ కోపోయింది. ప్రమాద సంఘటన ప్రత్యేక్షంగా చూసిన స్థానికు 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా గాయపడిన ఆ మహిళను గాంధీ హాస్పిటల్ కు తరలించి వైద్యం అందించారు. మరో వైపు మహిళ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. చికిత్స పొందుతూ మహిళ మృతి చెందినట్లు వైద్యులు తెలియజేశారు. అమహిళ పూర్తి వివరాలు ఇంకా తెలియలేదు. ఇక ప్రమాద విషయం తెలుసుకున్న తిరుమలగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.నాగరాజు పోలీస్ సిబ్బందిని పంపించి నిందితులను డ్రైవర్ ఏ.మారుతీ (60) అదుపులోకి తీసుకొని, డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ మారుతి ను అదుపు లోకి తీసుకున్న పరీక్ష చేయగా అతను మద్యం సేవించినట్లు పోలీసులు గుర్తించారు.

## సీఎం మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు మాత్రం గడప దాటడం లేదు.. రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు

ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, గడిచిన 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన దుస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ చేతలు మాత్రం గడప దాటడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. గురుకులాల భోజనంలో నాణ్యత లేకుంటే జైలుకే అని బాలల దినోత్సవం నాడు సీఎం ప్రగల్భాలు పలకడం తప్ప.. ఎలాంటి కార్యచరణకు దిక్కులేదని అన్నారు. సంగారెడ్డి జిల్లా బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నిన్న మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం కలచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన విద్యార్థులు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతుంటే, వారిని కాపాడాల్సిన ప్రభుత్వం చోద్యం చూడటం శోచనీయమని పేర్కొన్నారు. ఈ చావులు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వాంకిడిలో గురుకులంలో పాఠాలు వినాల్సిన విద్యార్థిని గత 17 రోజులుగా నిమ్స్‌లో వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతున్నదని హరీశ్‌రావు అన్నారు. దీనికి కారణం ఎవరని ప్రశ్నించారు. ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రుల కలను సాకారం చేయాలనుకున్న బాసరలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని బలవన్మరణానికి కారణం ఎవరని నిలదీశారు. సంగారెడ్డి బీసీ గురుకులంలో ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారి ఆత్మహత్యకు కారణం ఎవరని అడిగారు. ఇలా చెప్పుకుంటూ పోతే, గురుకులాలలో గత 11 నెలల్లో సగటున నెలకు ముగ్గురు ప్రాణాలు కూలిపోతున్నారని.. ఈ మరణాలకు కారణం ఎవరని ప్రశ్నించారు. ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ లోనూ ఇదే దుస్థితి కొనసాగడం దురదృష్టకరమని హరీశ్‌రావు మండిపడ్డారు. ఘనత వహించిన కాంగ్రెస్ పాలనలో ముగ్గురు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని..ఈ మరణాలకు కారణం ఎవరని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిన గురుకులాలు.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకి దిగజారిపోతుండటం బాధాకర మని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుకులాలు నరకకూపాలుగా మారాయని అన్నారు. విద్యా శాఖతో పాటు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ, మైనార్టీ శాఖలు నిర్వహణలో ముఖ్యమంత్రి నిర్లక్ష్యం, అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి నిర్వహించే శాఖల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక మిగతా శాఖల పనితీరు గురించి చెప్పాల్సిన పనిలేదని హరీశ్‌రావు అన్నారు. ఇంకెంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవాలి ముఖ్యమంత్రి గారూ అని నిలదీశారు. ఇంకెప్పుడు మీ కార్యచరణ మొదలుపెట్టి విద్యార్థులను కాపాడుతారని ప్రశ్నించారు. ఈ చావులకు ప్రభుత్వం బాధ్యత వహించి, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## అంబులెన్స్‌కి దారి ఇవ్వనందుకు లైసెన్స్ రద్దు.. రూ.2.5 లక్షల ఫైన్







**శాసనసభ/హైదరాబాద్:** ప్రమాదంలో ఉన్న రోగులను తరలించేందుకు అంబులెన్స్‌ను అడ్డుకున్న ఓ కారు యజమానికి కేరళ ట్రాఫిక్ పోలీసులు భారీ జరిమానా విధించారు. అంతేకాదు అతని డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేసారు. ఈ ఘటనలో అతడికి ఏకంగా రెండున్నర లక్షల రూపాయలు ఫైన్ వేశారు ట్రాఫిక్ పోలీసులు. ఈ ఘటన కేరళలో చోటుచేసుకుంది. డ్రైవర్ బాధ్యతారాహిత్యానికి పాల్పడినందుకు కేరళ పోలీసులు చేసిన పనికి వారికి దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కేరళలో రద్దీగా ఉండే రోడ్డుపై కారు వెళ్తోంది. ఆ కారు వెంబడే అంబులెన్స్ వస్తుంది. అయితే, లోపల రోగి పరిస్థితి కాస్త ఇబ్బందిగా ఉండడంతో అంబులెన్స్ డ్రైవర్ వేగంగా నడుపుతున్నాడు. ఆ సమయంలో అంబులెన్స్ సైరన్ మోగిస్తానే ఉన్నాడు. సదరు అంబులెన్స్ డ్రైవర్ కారును పక్కకు తప్పుకోవాలనే ఉద్దేశ్యంతోనే హారన్ కూడా మోగించడం మొదలుపెట్టాడు. అలా ఒకేసారి సైరన్, హారన్ మోగుతున్నా సదరు కారు డ్రైవర్ వారికి దరి ఇవ్వలేదు. ఈ ఘటన కొన్ని కిలోమీటర్ల పాటు జరిగింది. ఆ సమయంలో అంబులెన్సు ముందు భాగంలో కూర్చున్న వైద్య సిబ్బంది వీడియో తీసి, సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. అది సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అంబులెన్స్ డ్రైవర్ ను కూడా విచారించిన పోలీసులు.. వారు ఇచ్చిన సమాచారంతో కారును నడిపిన యజమాని ఇంటి వద్దకు వెళ్లి మరీ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు ఏకంగా రెండున్నర లక్షల జరిమానా విధించారు. ఇకపోతే, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వాహనాలకు దారి ఇవ్వాల్సిన కనీస బాధ్యత మోటారు వాహనాల చట్టం ప్రకారం.. వాహనం నడిపే ప్రతి ఒక్కరి డ్రైవర్ పైనా ఉంటుంది. దీన్ని ఉల్లంఘించినందుకు గాను అతనికి ట్రాఫిక్ పోలీసులు భారీ జరిమానా విధించి లైసెన్స్ కూడా రద్దు చేసారు. దీనితో పోలీసుల చర్యపై అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుని 'మూసీ నిద్ర' కార్యక్రమం చేశారు..



**మలుపు / హైదరాబాద్ :** బీజేపీ చేపట్టిన 'మూసీ నిద్ర' కార్యక్రమంపై తెలంగాణ మంత్రులు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. తాజాగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుని బీజేపీ నాయకులు మూసీ నిద్ర కార్యక్రమం చేశారని ఆరోపించారు. నిర్వాసితుల సమస్యలు నిజంగా తెలుసుకోవాలనుకుంటే ఆలౌట్లు, మస్కిటో కాయిల్స్ అవసరమా అని అన్నారు. కిషన్ రెడ్డికి ఇప్పటికైనా ఆ ప్రాంత వాసుల సమస్య తెలిసిరావొచ్చు.. కలుషితమైన నీరు, గాలి మధ్య దుర్భర జీవితం గడుపుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మూసీ నిర్వాసితుల కష్టాలు తెలవాలంటే అక్కడికి వెళ్లి ఉండాలని సీఎం అన్నారు.. రాష్ట్రంలో పార్టీపై నిందలు వేస్తే మహారాష్ట్రలో ఓట్లు వస్తాయని మూసీ నిద్ర ఎంచుకున్నారని ఆరోపించారు. మంచి నీరు, మంచి ఇల్లు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం చూస్తుంది.. ఓట్లు వేసి ఎంపీగా, ఎమ్మెల్యేలుగా గెలిచిన వారే ప్రక్షాళన అడ్డుపడుతున్నారని మంత్రి మండిపడ్డారు. గోడలు కడితే సరిపోతుంది అంటూ బీజేపీ నాయకులు అంటున్నారు.. డీపీఆర్ రానివ్వండి శాస్త్రీయంగా గోడలే కట్టాలో.. ఇంకేమైనా చేయాలో సలహాలు ఇవ్వండని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## వందే భారత్ రైలు ఆహారంలో పురుగులు.. జీలకర్ర అని ఉద్యోగి దబాయింపు

తిరునెల్వేలి-చెన్నై మధ్య నడుస్తున్న వందేభారత్ రైలులో ఆహారంగా వడ్డించిన సాంబార్‌లో మూడు కీటకాలు కనిపించాయి. వాటిని కనుగొన్న ప్రయాణిస్తున్న మురుగన్ అనే ప్రయాణికుడు ఫుడ్ ప్రొవైడర్‌కు ఫోన్ చేశాడు. తన చేతితో రెండు పురుగులను తొలగించగా.. మిగిలిన పురుగును మురుగన్ తన చేత్తో పట్టుకుని చూపించాడు. దీంతో ఉద్యోగి.. ఇది పురుగు కాదు.. జీలకర్ర అని చెప్పి విషయాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించాడు. ఈ వివరణతో విసుగు చెందిన మురుగన్ ఫిర్యాదును ఉన్నతాధికారులకు ముందుకు తీసుకెళ్లాడు. ఆ సంభాషణను కెమెరాలో రికార్డు చేసి ఆహారాన్ని తిరిగి ఇచ్చాడు. అతని చుట్టూ ఉన్న ప్రయాణీకులు కూడా ఆహారాన్ని తిరిగి ఇచ్చారు. మురుగన్ మాట్లాడుతూ.. "పిల్లలకు ఇలాంటి ఆహారం ఇస్తే, వారికి ఫుడ్ పాయిజన్ వచ్చే అవకాశం ఉంది. ఇడ్లీ మీద రంగు జాడలు ఉన్నాయి." అని ఆగ్రహం వ్యక్తం చేశాడు. కానీ మురుగన్‌ను, అతని చుట్టూ ఉన్న ప్రయాణీకులను సాంబార్ మసాలాలో వేసిన జీలకర్ర అని ఉద్యోగులు నమ్మించడానికి ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న దక్షిణ రైల్వే ఒక వివరణ ఇచ్చింది.

## భయానక పరిస్థితుల్లో మూసీ పరివాహక ప్రజలు

పేదలపై రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంతంలో రాత్రి బస చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. అక్కడి ప్రజలు భయానక పరిస్థితుల్లో ఉన్నారని చెప్పారు. సుమారు 10 మంది గుండె పోటుతో మృతి చెందారని తెలిపారు. ప్రజాపాలన అంటే ఇళ్లు కూలగొట్టడమా అని ప్రశ్నించారు. మూసీలోకి మురికి నీరు రాకూడదంటే రూ.వేల కోట్లు కావాలన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూసీకి.. కృష్ణా, గోదావరి జలాలు ఎలా తెస్తారో చెప్పాలన్నారు. ఇళ్లు కూల్చకుండా దీన్ని అభివృద్ధి చేయాలని కిషన్‌రెడ్డి చెప్పారు. మూసీ సుందరీకరణకు భాజపా వ్యతిరేకం కాదని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. కానీ ఇందు కోసమని చెప్పి పేదల ఇళు ్ల కూలుస్తామంటే ఊరుకోమన్నారు. ప్రజలు ఒప్పుకొంటే మూడింతల పరిహారం ఇచ్చి తీసుకోవాలన్నారు. మూసీ సుందరీకరణ అంటే ఇళ్లు కూల్చడం కాదు.. నీటిని శుద్ధి చేయడం అని ఎద్దేవా చేశారు.

## తెలంగాణలో భూసేకరణ ఎందుకు అడ్డుకోలేకపోయింది.. రాహుల్‌గాంధీపై కేటీఆర్ సీరియస్

కొడంగల్ రైతుల కన్నీటికి ఎందుకు కారణభూతమైందని ప్రశ్నించారు. అదానీ -అంబానీలపై మీ జంగ్.. రామన్నపేటలో అదానీ ఫ్యాక్టరీకి ద్వారాలు ఎందుకు తెరిచిందని అడిగారు. తెలంగాణ కాంగ్రెస్ పాలిత రాష్ట్రమే కదా.. ఎందుకు అభ్యంతరం చెప్పలేదని మండిపడ్డారు. నేను కొట్టినట్లు చేస్తా.. నువ్వు ఏడ్చినట్లు చేయి అనే ఒప్పందమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుమ్మక్కు రాజకీయంలో ఇదో రహస్యమా అని అడిగారు. రేవంత్... అదానీలతో వ్యాపార బంధమా అని ప్రశ్నించారు. అదానీ... అంబానీలపై మీ పోరాటం ఓ భూటకమని.. తెలంగాణకు కాంగ్రెస్ తరతరాల దరిద్రమని మండిపడ్డారు.

శాసనసభ

సోమవారం 18 నవంబర్ - 2024

# మెగా హీరోలకు శాపంలా మారిన ఆ 'పేరు'!



మెగా హీరోలంటే నిర్మాతలతోపాటు డిస్ట్రిబ్యూటర్లు, ప్రేక్షకులు కూడా భయపడిపోతున్నారు. ఏ హీరో నుంచి సినిమా వచ్చినా కచ్చితంగా ఫ్లాప్ అవడం మాత్రం ఖాయం అనే లెక్క వేసుకుంటున్నారు. రోజురోజుకు మెగా హీరోల నుంచి సినిమాలు వస్తున్నాయంటే వాటి కొనుగోలుకు డిస్ట్రిబ్యూటర్లు ముందుకు రావడంలేదు. తాజా మెగా హీరో వరుణ్ తేజ్ నుంచి వచ్చిన మట్కా చిత్రం డిజాస్టర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. దీనివల్ల కొనుగోలుదారులంతా నిండి మునిగిపోయారు.

**కాస్ట్ ఫెయిల్యూర్ గా నిలిచింది**

తెలుగు సినీ పరిశ్రమలో నాలుగు దశాబ్దాల నుంచి అగ్ర కథానాయకుడిగా కొనసాగుతున్నారు మెగాస్టార్ చిరంజీవి. రాజకీయాల్లోకి వెళ్లి అందులో ఇమడలేక మళ్లీ తిరిగివచ్చేశారు. ఆ తర్వాత ఆయన చేసిన సినిమాల్లో హిట్ అయినవి కేవలం రెండే. ఖైదీనెంబర్ 150 కాగా, మరొకటి వాల్తేరు వీరయ్య. సైరా నరసింహారెడ్డికి భారీ బడ్జెట్ అవడంతో కాస్ట్ ఫెయిల్యూర్ గా నిలిచింది. గాడ్ ఫాదర్, భోళాశంకర్.. అన్నీ ఫ్లాప్ సినిమాలే. బయ్యర్లంతా భారీగా నష్టపోయారు. పవన్ కల్యాణ్ పారితోషికం ఎక్కువ కావడంతో అతని సినిమాలన్నీ కాస్ట్ ఫెయిల్యూర్ గా నిలుస్తున్నాయి. నాగబాబు కొడుకు వరుణ్ తేజ్ నుంచి వచ్చిన గత చిత్రాలు గని, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలంటైన్ అన్నీ నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు నష్టాలను మిగిల్చాయి.

# విశ్వక్ మాన్ విత్ గోల్డెన్ హార్ట్.. ఇచ్చి పడేసిండు



వరంగర్ నగరంలో ఆదివారం నాడు 'మెకానిక్ రాకీ' ప్రీరిలీజ్ ఈవెంట్ ను జరిపారు. కార్యక్రమానికి భారీగా హాజరైన సినీ అభిమానుల సమక్షంలో ప్రీ-రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ఈ కార్యక్రమంలో 'మెకానిక్ రాకీ' ట్రైలర్ 2.0 ను లాంచ్ చేశారు చిత్ర బృందం. ఈ కార్యక్రమంలో భాగంగా హీరో విశ్వక్ పలు కీలక వ్యాఖ్యలు చేసారు. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. మెకానిక్ రాకీ ట్రైలర్ 2.0 అదిరిపోయిందని, విశ్వక్ సేన్ ఇచ్చి పడేసిందిఆమె అన్నారు. విశ్వక్ మాన్ విత్ గోల్డెన్ హార్ట్ అని ఆమె అన్నారు. రెండు నెలల క్రితం వరంగల్లో చేస్తానని ఈ కార్యక్రమం చేస్తానని.. నాతో చెప్పారు. ఈరోజు ఆ మాట నిలబెట్టుకున్నారని ఆవిడ అన్నారు. అంతేకాకుండా వరదల సమయంలో రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్ కి రూ. 10 లక్షలు చొప్పున డొనేట్ చేశారని ఆమె గుర్తు చేసారు. అలాగే మెకానిక్ రాకీ టీం అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతూ, ఈ సినిమా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాని ఆవిడ అన్నారు. అలాగే కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మెకానిక్ రాకీ నిర్మాతలకు, సినిమా యూనిట్ కు, అభిమానులుకు అందరికీ నమస్కారం తెలుపుతూ.. మీ అందరి కేరింతలు చూస్తుంటే ఈ సినిమా సూపర్ హిట్ అయిపోతుందని పిస్తోందని ఆయన అన్నారు. అలాగే సినిమా యూనిట్ సభ్యులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ.. అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, వరంగల్ ఐ లవ్ యూ.. వరంగల్ కి రావడం ఫస్ట్ టైం. మీ ప్రేమ అభిమానానికి థాంక్యూ సో మచ్ అంటూ తెలిపింది. ట్రైలర్ 1.0 కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిందని, ట్రైలర్ 2.0 కూడా మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నానట్లు మాట్లాడారు. ఇది యూత్ అండ్ మాస్, ఫ్యామిలీ ఎంటర్టైనర్ అని, తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని, అందరూ తప్పకుండా నవంబర్ 22న థియేటర్స్ లో చూడాలంటూ ఆవిడ వ్యాఖ్యానించారు.

# నాగచైతన్య-శోభితల వెడ్డింగ్ కార్డు చూశారా? ఫొటోలు వైరల్

హీరో నాగచైతన్య, నటి శోభితా ధూళిపాళ్ల వివాహ వేడుకలకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. డిసెంబరు 4న అన్నపూర్ణ స్టూడియోస్ వేదికగా జరిగే ఈ వేడుకను నిర్వహించేందుకు పెద్దలు నిర్ణయించినట్లు సమాచారం. ఈ క్రమంలో ప్రముఖులు, బంధువులు, సన్నిహితులకు ఆహ్వానాలను పంపుతున్నారు. ముఖ్యంగా శోభిత తరపున బంధువులకు ఇస్తున్న వివాహ ఆహ్వాన పత్రిక ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతున్నాయి. కేవలం పెళ్లి కార్డు మాత్రమే కాకుండా బుట్టలో చీర, పసుపు కుంకుమ, వెండి వస్తువు.. వీటన్నింటిని కలిపి పెళ్లికార్డుగా ఆహ్వానం అందించినట్లు వైరల్ అయిన ఫొటో చూస్తే అర్థమవుతోంది. వధువు, వరుడు తల్లిదండ్రులతో పాటు, వాళ్ల తాతయ్య బామ్మల పేర్లను కూడా చేర్చారు. 'ఈ ప్రత్యేకమైన సందర్భంలో మీ శుభాకాంక్షలు, దీవెనలు మాకు దక్కే గొప్ప గౌరవం' అని ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు.





# సినిమాల్లో అవకాశాలు కోసమే కదా ఇదింతా..!!



ఒకప్పుడు తెలుగులో టాప్ హీరోయిన్‌గా రకుల్ ప్రీత్ సింగ్ ఓ వెలుగు వెలిగిన సంగతి అందరికి తెలిసిందే. మహేష్ బాబు, ఎన్టీఆర్ , అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో నెంబర్ వన్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన రకుల్.. వరుస ఫ్లాపులతో డీలా పడిపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లో కొన్నిసినిమాల్లో నటించినప్పటికీ అక్కడ ఆమెకు సరైన హిట్ మాత్రం దక్కలేదు. దీంతో రకుల్‌కు అవకాశాలు తగ్గిపోయాయి. ఇదే సమయంలో రష్మిక, పూజా హెగ్డె, శ్రీలీల వంటి స్టార్స్ ఇండస్ట్రీలోకి దూసుకురావడంతో రకుల్ రేసులో వెనుకపడిపోయింది. ఫొటో షూట్లు, జిమ్ వీడియోలతో గ్లామర్‌గా కనిపించినా కూడా ఫలితం లేకుండా పోయింది. రకుల్ సినిమాల్లో కనిపించి రెండేళ్లు కావొస్తోందంటే ఆమె పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక రకుల్ వ్యక్తిగత జీవితానికి వస్తే... జాకీ భగ్నానీ అనే వ్యక్తితో రకుల్ ప్రేమాయణం సాగించింది. రెండేళ్లు డేటింగ్ చేసిన వీరిద్దరు ఈ ఏడాది ఫిబ్రవరి 21 పెళ్లి చేసుకని ఒకటైయ్యారు. రకుల్ చేతిలో ప్రస్తుతం ఒక్క సినిమా కూడా చేతిలో లేకపోవడం విశేషం. అయినప్పటికి సోషల్ మీడియాలో మాత్రం ఈ భామ ఎప్పుడు యాక్టివ్‌గానే ఉంటోంది. జిమ్‌కు వెళ్తోన్న వీడియోలు, లేటెస్ట్ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేస్తుంటుంది. తాజాగా తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను పోస్ట్ చేసింది. వైట్ కలర్‌తో కూడిన హాట్ ఫొటోలను నెట్టింట వదిలింది. "మసాలా" మ్యాగజైన్ కవర్ పేజ్‌లో ఆమె ఈ లుక్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా ఈ వైట్ డ్రెస్‌లో రకుల్ హాట్‌గా కనిపిస్తోంది. తన ఎద అందాలు చూపిస్తూ ఇచ్చిన ఫోజులు అయితే హైలెట్‌గా నిలిచాయి. ఇక నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తూ పొగడ్తలతో కామెంట్ బాక్స్‌ను నింపేస్తున్నారు. మరికొందరేమో రకుల్ ఇప్పుడు అందాలు చూపించిన వేస్ట్ అని ఆమెకు పెళ్లైందని, సినిమాల్లో అవకాశాలు దక్కడం కష్టమే అని అర్థం వచ్చేలా కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం రకుల్ హాట్ ఫొటోషూట్ నెట్టింట వైరల్‌గా మారింది.

# ఆస్ట్రేలియాతో ఐదు టెస్టులు.. బుమ్రా 20 వికెట్లు పడగొడితే..

ఆస్ట్రేలియా, భారత్ మధ్య కీలక సమరానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. మరో నాలుగు రోజుల్లో (నవంబర్ 22న) బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ ప్రారంభంకానుంది. పెర్త్ వేదికగా తొలి టెస్టు జరగనుంది. స్వదేశంలో కివీస్‌తో టెస్టు సిరీస్ కోల్పోయిన భారత్ ఆస్ట్రేలియాను వారి సొంతగడ్డపై ఎలా ఎదుర్కొంటుందనేది ఆసక్తిగా మారింది. ఈ ఐదు టెస్టుల సిరీస్‌లో పేసర్లు కీలకపాత్ర పోషించే అవకాశముంది. సీనియన్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై టీమ్‌ఇండియా భారీ అంచనాలు పెట్టుకుంది. ఈ సిరీస్‌లో బుమ్రా రాణిస్తే ఓ అద్భుతమైన రికార్డును సాధించే అవకాశముంది. అతను మరో 20 వికెట్లు పడగొడితే కపిల్‌దేవ్ ను అధిగమించి ఆస్ట్రేలియాలో అత్యధిక వికెట్లు సాధించిన భారత బౌలర్‌గా రికార్డు సృష్టిస్తాడు. బుమ్రా కంగారుల గడ్డపై ఇప్పటివరకు ఏడు టెస్టులు ఆడి 32 వికెట్లు తీశాడు. కపిల్‌దేవ్ ఆస్ట్రేలియాలో 11 టెస్టులు ఆడి 51 వికెట్లు సాధించాడు. ఓవరాల్‌గా ఆస్ట్రేలియాలో భారత్, ఆసీస్ మధ్య జరిగిన టెస్టుల్లో ఎక్కువ వికెట్లు పడగొట్టిన రికార్డు నాథన్ లైయన్ (60 వికెట్లు, 15 మ్యాచ్‌లు) పేరిట ఉంది. ఇదిలా ఉండగా.. టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన భార్య రెండో కాన్పు కోసం భారత్‌లోనే ఉండిపోయాడు. శుక్రవారం రోహిత్ సతీమణి రితికా సజ్దే పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. అయితే, తొలి టెస్టులో రోహిత్ ఆడతాడా? లేదా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. హిట్‌మ్యాన్ ఆడకపోతే బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. విమర్శలపై ఎక్కువ దృష్టిపెట్టకండి బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఆడే భారత జట్టుకు టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఆల్ ది బెస్ట్ చెప్పాడు. తమపై వస్తున్న విమర్శలపై ఎక్కువ దృష్టిపెట్టొద్దని టీమ్‌ఇండియా ఆటగాళ్లకు సూచించాడు. ఒత్తిడికి లోనుకావొద్దని, బాగా ఆడిన జట్టు గెలుస్తుందని కపిల్‌దేవ్ పేర్కొన్నాడు. ఇటీవల స్వదేశంలో భారత జట్టు కివీస్‌తో టెస్టు సిరీస్‌ను 0-3తో కోల్పోయిన విషయం తెలిసిందే. దీంతో భారత జట్టు విమర్శలపాలైంది.

ఆస్ట్రేలియాలో అత్యధిక వికెట్లు పడగొట్టిన భారత బౌలర్లు

కపిల్ దేవ్ - 51
అనిల్ కుంబ్లే - 49
రవిచంద్రన్ అశ్విన్ - 39
బిషన్ సింగ్ బేడీ - 35
జస్‌ప్రీత్ బుమ్రా - 32
ఎరపల్లి ప్రసన్న - 31
మహ్మద్ షమి - 31
ఉమేశ్ యాదవ్ - 31
ఇషాంత్ శర్మ - 31




# విరాట్ కోహ్లీపై స్లెడ్జింగ్ వద్దు.. బెడిసికొట్టొచ్చు: గ్లెన్ మెక్‌గ్రాత్



న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను కోల్పోయిన భారత్ మరో భారీ 'పరీక్ష'కు సిద్ధమైంది. ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపైనే ఢీకొట్టనుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా నవంబర్ 22 నుంచి మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ గైర్హాజరీలో బ్యాటింగ్ విభాగాన్ని నడిపించాల్సిన బాధ్యత విరాట్ కోహ్లీపైనే ఉంది. గత కొన్ని సిరీసుల్లో అతడి ఫామ్ గొప్పగా ఏమీలేదు. కానీ, ఆసీస్ గడ్డపై కోహ్లీకి మంచి రికార్డే ఉంది. భారత్ హ్యాట్రిక్‌కు అడ్డుకట్ట వేసి.. ఈసారైనా సిరీస్‌ను పట్టేయాలనే లక్ష్యంతో ఆస్ట్రేలియా సిద్ధమవుతోంది. విరాట్‌ను మరోసారి భారీ స్కోర్లు చేయనీయకుండా చేస్తే .. సిరీస్‌లో ఆసీస్ పైచేయి సాధిస్తుందని మాజీ క్రికెటర్ గ్లెన్ మెక్‌గ్రాత్ వ్యాఖ్యానించాడు. ప్రస్తుత సారథి పాట్ కమిన్స్ స్లెడ్జింగ్ చేసే అవకాశాలు చాలా తక్కువని మెక్‌గ్రాత్ పేర్కొన్నాడు."భారత జట్టుపై తీవ్ర ఒత్తిడి ఉండటం సహజమే. కివీస్ చేతిలో 0-3 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. స్టార్ బ్యాటర్లు పెద్దగా ఫామ్‌లో లేరు. విరాట్ కోహ్లీపై భారం ఎక్కువే ఉంటుంది. ఆసీస్ బౌలర్లు అతడిని టార్గెట్ చేస్తారనడంలో సందేహం లేదు. కానీ, కోహ్లీకి మాపై ఇక్కడ మంచి రికార్డే ఉంది. అతడిని స్లెడ్జింగ్ చేయడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదు. అది ఆసీస్‌పైనే తీవ్ర ప్రభావం పడే అవకాశం లేకపోలేదు. ఒత్తిడిలో ఉన్న అతడిని కదిలించకుండా ఆడనివ్వాలి. ఒక్కసారి పుంజుకుంటే మాత్రం కోహ్లీని ఆపడం ఎవరి తరమూ కాదు. కెప్టెన్ పాట్ కమిన్స్ సాధారణంగా స్లెడ్జింగ్ చేయడు. కానీ, ఈసారి చేస్తే మాత్రం సంతోషమే. కమిన్స్ భావోద్వేగ ప్లేయర్. జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు చవిచూశాడు. కానీ, కోహ్లీని స్లెడ్జింగ్ చేయొద్దని మరోసారి చెబుతున్నా. ఒక్కసారి ఫైర్ అయ్యాడంటే తిరిగి చెల్లించేందుకు సిద్ధంగా ఉంటాడు" అని మెక్‌గ్రాత్ వెల్లడించాడు."స్వదేశంలో టెస్టు సిరీస్‌ను కోల్పోయిన భారత్‌కు ఆసీస్ పర్యటనలో వెనుక నుంచి మంచి కిక్ అవసరం. అప్పుడే బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియా బలంగా పోటీనివ్వగలదు. ఒక్క సిరీస్‌లో ప్రదర్శన బాగోలేనంత మాత్రాన తేలికగా తీసుకోవడానికి లేదు. సుదీర్ఘ ఫార్మాట్‌లో టీమ్‌ఇండియాకు చాలా అనుభవం ఉంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవాలంటే భారత్‌తోపాటు ఆస్ట్రేలియాకూ ఈ సిరీస్ అత్యంత కీలకం. ఇందులో ఏమాత్రం తేడా వచ్చినా వెనుకపడిపోవడం ఖాయం. గత రెండు పర్యాయాలు మా జట్టుకు ఇక్కడ ఎదురు దెబ్బ తగిలింది" అని ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మ్యాథ్యూ హేడెన్ వ్యాఖ్యానించాడు.

# అలాంటి అంపైర్ ఎవరో గుర్తుపట్టారా? సచిన్ పోస్టు వైరల్



క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్ ఆటకు వీడ్కోలు పలికినా అతడికున్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే సచిన్ తాజాగా పెట్టిన ఓ పోస్టు అభిమానుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇంతకీ ఆ పోస్టు ఏంటంటే..?మూడు పెద్ద చెట్ల ముందు నిల్చొని బ్యాటింగ్ చేస్తున్నట్లు పోజు ఇస్తున్న ఫొటోను సచిన్ తాజాగా తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశాడు. "ఈ చెట్లను పెద్ద స్టంప్స్‌గా భావించే అంపైర్ ఎవరో గుర్తుపట్టగలరా?" అని అర్థం వచ్చేలా క్యాప్షన్ పెట్టాడు. అంతే.. అది కాస్తా వైరల్‌గా మారింది. చాలా మంది అభిమానులు "ఆయన ఎవరో కాదు వెస్టిండీస్ మాజీ అంపైర్ స్టీవ్ బక్నర్" అంటూ కామెంట్లు చేస్తున్నారు. బక్నర్ తీర్పుల్లో అనేక తప్పులు ఉన్నాయంటూ అభిమానుల నుంచి అప్పట్లోనే తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తమైంది. ఆ నాటి తీర్పులకు సంబంధించిన వీడియోలు, క్లిప్‌లను తాజాగా పలువురు పోస్ట్ చేస్తున్నారు. ఆయన తప్పుడు నిర్ణయాల కారణంగా సచిన్ అనవసరంగా ఔట్ అయ్యాడంటూ మీమ్స్ వెల్లువెత్తుతున్నాయి. తెండూల్కర్ విషయంలో కొన్ని నిర్ణయాలను తప్పుగా ఇచ్చినట్లు గతంలోనే బక్నర్ అంగీకరించాడు.




తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| సోమవారం 18 నవంబర్ - 2024 || పేజీలు : 4

# వర్షపు నీరు,డ్రైనేజీ నీరు సజావుగా వెళ్లేలా రోడ్డు నిర్మాణం జరగాలి

## - రోడ్డు మధ్యలో అండర్ గ్రౌండ్ క్రాసింగ్లు ఎక్కువగా పెట్టాలి







**చండూరు నవంబర్ 17 (శాసనసభ న్యూస్) :** చండూరు మున్సిపాలిటీలో రోడ్డు నిర్మాణ పనుల పరిశీలనలో అధికారులకు పలు సూచనలు చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చండూరు మున్సిపాలిటీలో రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చండూరు మున్సిపాలిటీ పరిధిలో 1.9 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న డబుల్ లైన్ సిసి రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. సీసీ రోడ్డు నిర్మాణం నాణ్యతగా ఉందా లేదా సిసి రోడ్డు నిర్మాణం పూర్తయ్యాక వర్షపు నీరు ఎటువైపు వెళుతుందనే విషయాలను అడిగి తెలుసుకుని నీరు వెళ్లే ప్రాంతంలో పైపుల సైజు పెంచాలని సూచించారు. మిషన్ భగీరథ పైపులైను లతోపాటు మున్సిపాలిటీ నీటి పైపులైన్లు ఎటువైపు వెళుతున్నాయని ఆరా తీశారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల భవిష్యత్తు కాలంలో కూడా డ్రైనేజీ వాటర్ నిల్వ ఉండకుండా సజావుగా వెళ్లేలా రోడ్డు మధ్యలో క్రాసింగ్ ల సంఖ్య పెంచాలని సూచించారు. నిర్మించే రోడ్డు నిర్మాణము డ్రైనేజీ చివర్ల వరకు 84 ఫీట్ల వరకు ఉంటుందని మరో ఆరు ఫీట్లు పెంచినట్లయితే భవిష్యత్తులో ఎటువంటి కేబుల్స్ కానీ పైపులైన్లు గాని వేసుకోవడానికి వేసులుబాటుగా ఉంటుందని అధికారులు గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మున్సిపాలిటీకి సంబంధించి మాస్టర్ ప్లాన్ తయారు చేయించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేకపోతే సహించేది లేదని, నాణ్యతతో రోడ్డు నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్ ని సూచించారు.

### చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకుంటాం

### త్వరలోనే రుణమాఫీ అమలవుతుంది.

కార్మికుల విషయాన్ని ప్రస్తావించిన చేనేత పరిరక్షణ సేవా సమితి(సిపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ చండూరు చేనేత కార్మికులను ప్రభుత్వ అన్ని విధాల ఆదుకుంటుందని అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం చండూరులో ఒక కార్యక్రమానికి హాజరైన ఆయనతో చేనేత పరిరక్షణ సేవా సమితి(సిపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ చేనేత కార్మికుల విషయాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ కోసం కార్మికులు ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లరు. బ్యాంకర్లు త్రిఫ్ట్ ఫండ్ లో వచ్చిన డబ్బులను అప్పు కింద జమ చేస్తామని వివరించారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలోనే రుణమాఫీ జరుగుతుందని నిధుల సమీకరణలో కొంత ఆలస్యం కావచ్చు కానీ తప్పనిసరిగా రుణమాఫీ అవుతుందని కార్మికులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

### మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభం

మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో స్త్రీ శక్తి లోన్ ద్వారా నిర్మించుకున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మహిళ సంఘాల సభ్యులు.

### నాగమణికి ఇచ్చిన మాటను నెరవేర్చిన రాజగోపాల్ రెడ్డి.

చండూరు మండలం చామలపల్లి గ్రామానికి గతంలో పర్యటనకు వెళ్ళిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని నాగమణి అనే యువతి మా ఇంటి ముందు సిసి రోడ్డు లేదు సార్ అని కోరడంతో తప్పకుండా వేయిస్తానని గతంలో మాటిచ్చారు గౌరవ ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం చామలపల్లి చేరుకొని నాగమణి కోరిక ప్రకారం సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యే కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

### గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం చొప్పరి వారి గూడెంలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యం దిశగా అడుగులు వేయాలి

- ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మా రంగం
- జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. శోభరాణి
- మానవాళి మనుగడకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి
- ఎమ్ఆర్ఎం కళాశాల ఛైర్మన్ మహమ్మద్ హబీబుద్దీన్
- ఎమ్ఆర్ఎం కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ డే - 2024










**ఇబ్రహీంపట్నం జోన్ ప్రతినిధి నవంబర్, ( 17) :** విద్యార్థులు ఉన్నత లక్ష్యం దిశగా అడుగులు వేయాలని జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. శోభరాణి అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని చింతపల్లిగూడ ఎంఆర్ఎం కళాశాలలో మొదటి సంవత్సరం బీ. ఫార్మాసీ, ఎం.ఫార్మసీ, ఫామ్ –డీ విద్యార్థులకు ఓరియంటేషన్ డే - 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఓరియంటేషన్ డే ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.శోభరాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... విధ్యార్థులకు చదువు నిజ జీవితంలో ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. నేర్చుకోవాలన్న తపన,ఆలోచనా విధానాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. వినగలిగే శక్తిని అలవర్చుకుంటే పుట్టుకొస్తాయని, తద్వారా సృష్టించవచ్చని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఫార్మారంగం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. హైదరాబాద్ చుట్టూ ప్రక్కల కూడా అనేక ఫార్మాసిస్టులో ఇండస్ట్రీలో ల్యాబులు, సెక్టర్లు, ఉండడం వల్ల ఫార్మాసీ చేసిన విద్యార్థులకు పెద్ద ఎత్తున ఉద్యోగ,అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ముచ్చర్ల ఫార్మసీటీ ఫార్మా రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోజులో ఉండే 24 గంటల సమయాన్ని 15 నిమిషాలుగా విభజించుకొని, అవసరాలకు అనుగుణంగా కలలను సాకారం చేసుకునే దిశగా కృషి చేయాలన్నారు. నేటి ఆధునికతకు అనుగుణంగా స్టార్టప్ మైండ్ సెట్ అలవర్చుకోవాలని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేయాలన్నారు. అప్పుడే మానవాళికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయగలుగుతారని వివరించారు. జీవిత లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాని సాధనకు నిరంతరం ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఫార్మసీ చేసిన వాళ్ళకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.అనంతరం ఎంఆర్ఎం కళాశాల ఛైర్మన్ మహమ్మద్ హబీబుద్దీన్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లలను ఫార్మా రంగంలో చేర్పించాము పని అయిపోయింది అని కాకుండా నిత్యం పర్యవేక్షణ ఉండాలని కోరారు. విద్యార్థులకు ఎంఆర్ఎం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులకు అన్ని వసతులతో మెరుగైన విద్యను అందిస్తుందని చెప్పారు. ఫార్మా రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించి ఎంతోమంది తమ కళాశాల విద్యార్థులు వివిధ రంగాల్లో, కార్పొరేట్ దిగ్గజాలలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కళాశాలలో చేరిన విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు అన్ని విధాలుగా తమ కళాశాల యాజమాన్యం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఫార్మసీ విధ్యార్థులకు కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తూన్నామన్నారు. ఫార్మా రంగంలో ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది, ఉద్యోగ,అవకాశాలు కల్పించే విధంగా తమ కళాశాల కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ అసీఫ్దిద్దిన్ అన్సారీ, ప్రిన్సిపాల్ శ్యామ్, డాక్టర్ సునీత, వాహీద్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్గొండలో జరిగే నవంబర్ 23 న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి











**చండూర్ నవంబర్ 17 (శాసనసభ న్యూస్) :** ఆదివారం చండూరు మండల కేంద్రంలో మాదిగల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ చండూరు మండలాధ్యక్షుడు ఇరిగి దుర్గ ప్రసాద్ మాదిగ వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ తొలితరం ఉద్యమకారులు ప్రముఖ లాయర్ నాగారం అంజన్న మాదిగ,చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ,మాచర్ల సైదులు మాదిగ,ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ,ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి కోమిరె స్వామి మాదిగ సంయుక్తంగా మాట్లాడుతూ 30 సంవత్సరాల మందకృష్ణ మాదిగ దండోరా ఉద్యమ పోరాటాల ఫలితం ఎస్సీ రిజర్వేషన్లు ఉప వర్గీకరణ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ద్వారా సాగించుకున్న విషయం తెలిసిందే.ఈ సాధించుకున్న వర్గీకరణను అమలు చేసుకోవడం కోసం జాతి మొత్తం మరో పోరాటానికి సిద్ధం చేయడానికి ఈనెల 23న నల్గొండ జిల్లా కేంద్రంలో ఎన్జీ కాలేజీ మైదానంలో జరగబోయే మాదిగల ఆత్మీయ సమ్మేళనంను యావత్తు మాదిగ యువకులు నిరుద్యోగులు విద్యార్థులు ఉద్యోగులు మేధావులు మరియు మాదిగ జాతి ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్రంలోని మాదిగ ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కార్యదర్శి నల్గొండ రమేష్ మాదిగ ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా తిరుమలేష్ మాదిగ ఇరిగి రామన్న మాదిగ ఎమ్మార్పీఎస్ చండూరు మండల అధ్యక్షులు ఆకారపు యేసు మాదిగ, కొరపాటి గణేష్ మాదిగ, ఎంఎస్పీ మండల నాయకులు కురుపాటి శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాంపల్లి కన్వీనర్ బుషిపాక నరేష్ మాదిగ, కో కన్వీనర్ జోగి యాదయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మర్రిగూడ మండల నాయకులు మైలరపు రాజు మాదిగ మునుగోడు నియోజకవర్గ ఎంఎస్పి నాయకులు తరి సురేష్ మాదిగ, రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గరామలింగేశ్వర స్వామి

## సేవలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్,దంపతులు



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 17 :** మంచాల మండలం ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సావాల్లో కార్తీక మాసం సందర్భంగా బుగ్గ రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుమాధగోని రాణి,జంగయ్య గౌడ్ దంపతులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఎంతోమంది వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు బుగ్గరామలింగేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వస్తూ ఉంటారు కానీ జాతర ఉత్సవాల సమయంలోనే ప్రతి నాయకుడు దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం అని గొప్పలు చెప్పటమే తప్ప ఏ నాయకుడు కూడా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేదన్నారు. ఆలయాన్ని దేవాదాయ శాఖలో కలపడానికి కూడా గతంలో పాలకులు ఏ ఒక్కరు కూడా ప్రయత్నం చేయలేదు అన్నారు.స్థానిక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డిరంగా రెడ్డి గతంలోబుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయంలో వాగ్దానం చేసిన ప్రకారం నేను ఎమ్మెల్యేగా గెలుపొందితే స్వామివారి దేవాలయాన్ని దేవాదాయ శాఖలో కలపడానికి కృషి చేస్తాను అన్నమాటప్రకారం దేవాలయాన్ని దేవాదాయ శాఖలో కలిపి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట నిల బెట్టుకున్నారు.కార్తిక పౌర్ణమి రోజు మొదటి సారి ఎమ్మెల్యేహెూదాలో బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మీడియా ముఖంగా రాబోయే రోజుల్లోబుగ్గరామలింగేశ్వర స్వామిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అనటం చాలా సంతోషకరమని, ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. వచ్చేసంవత్సరం మంత్రి హెూదాలో స్వామివారిని దర్శించుకోవాలని మాధగోని జంగయ్య గౌడ్ స్వామివారిని కోరుకున్నారు.

## డిసెంబర్ లో జరగబోయే సిపిఐ స్వర్ణోత్సవాలు

# విజయవంతం చేయండి

### - మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి,నవంబర్ 17 :** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ నెలలో నిర్వహించే సిపిఐ స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ గ్రామ శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాల నుండి ప్రజాసంఘాల నాయకులు కార్మికులు, మహిళలు, విద్యార్థులు భారీ సంఖ్యలో బహిరంగ సభకు హాజరుకావాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ పోటీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. కార్యకర్తలు గ్రామాలలో కంకణ బద్ధలై పనిచేయాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 30 లోపు సభ్యత నమోదును పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జీని అంజన్ రావు, కొలుకులపల్లి కొండల్, గోవిందు ప్రసాద్, గుండ్లపల్లి ఇది రాములు, ఎండి శంషుద్దీన్, ఎండి జావేద్, చింతపల్లి ప్రవీణ్, ఎండి జలాల్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మండల కాంగ్రెస్‌లో దొరల పాలన

- అధ్యక్ష పదవి నుంచి ఎస్సీని తొలగించడం అన్యాయం.
- కారణం లేకుండా పదవి నుంచి తొలగించారని మండిపాటు.
- చామలపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు కలకొండ వెంకటయ్య తీవ్ర ఆరోపణలు.



**చండూరు,నవంబర్ 17 (శాసన సభ ) :** చండూరు మండల కాంగ్రెస్ పార్టీలో దొరల పాలన సాగుతోందని చామలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలకొండ వెంకటయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. ఎలాంటి కారణం లేకుండా తనను గ్రామ శాఖ అధ్యక్ష పదవి నుంచి తొలగించారని ఆయన మండిపడ్డారు. తాను కేవలం దళితుడిననే కారణంతోనే పదవి నుంచి తప్పించారని వెంకటయ్య తీవ్రంగా మండిపడ్డారు. మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గెలుపు కోసం, భువనగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ విజయానికై తాను ఎంతో కష్టపడ్డానని ఆయన తెలిపారు. దళితుడినైన తనను కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తొలగించి, ఓ దొరకు పట్టాభిషేకం చేయాలని చూస్తున్నారని వెంకటయ్య ఆక్షేపించారు. దళితుడిని అధ్యక్ష పదవిలో చూడలేని కర్ణం పంతులు మణిపాల్‌రెడ్డితో కొందరు నాయకులు కుమ్మక్కై తనను పదవి నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పూటకో పార్టీ మారే ఇలాంటివారిని కాంగ్రెస్‌లో చేర్చుకోవడం అన్యాయమని వెంకటయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓంకారం, గంట సత్యం డబ్బులకు లొంగిపోయారని ఆరోపించారు. తనను పదవి నుంచి తొలగించడం పట్ల ఎంపీ రాజగోపాల్‌రెడ్డి కూడా వ్యతిరేస్తున్నారని, అయినా కానీ కొందరు నీచులు దుర్భుద్ధి ప్రదర్శిస్తున్నారని వెంకటయ్య మండిపడ్డారు.

# గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ సి. నారాయణరెడ్డి



**ఇబ్రహీంపట్నం,శాసనసభన్యూస్ ప్రతినిధి నవంబర్ 17 :** రంగారెడ్డి జిల్లా, తట్టి అన్నారం లోని శ్రేయాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల, హయత్ నగర్ లోని వర్డ్ అండ్ డీడ్ ఎడ్యుకేషనల్ అకాడెమీలో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను ఆదివారం నాడు పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష నిర్వహణ గదులను, పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు.కలెక్టర్ వెంట ఇబ్రహీం పట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# 58 శాతం పూర్తయిన ఇంటింటి సర్వే..
# అత్యధికంగా ఈ జిల్లాలోనే

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే 2024) విజయవంతంగా సాగుతోంది.అన్ని వర్గాల సంక్షేమం, సామాజిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే దేశమందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నవంబర్ 6న ప్రారంభమైన ఈ సర్వే.. 12 రోజుల్లోనే సగానికిపైగా పూర్తయింది. ఆదివారం (నవంబర్ 17) నాటికి 58.3% సర్వే పూర్తయింది. సర్వేలో ముందుగా నవంబర్ 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఇళ్ల గణనను ప్రభుత్వం చేపట్టింది. సర్వేలో భాగంగా రాష్ట్రంలో మొత్తం 1,16,14,349 ఇళ్లను గుర్తించింది. నవంబర్ 9వ తేదీ నుంచి ఇంటింటి వివరాల సర్వే ప్రారంభించింది. మొత్తం రాష్ట్రంలో ఇప్పటివరకు 67,72,246 గృహాల సర్వే పూర్తయింది.



నవంబర్ 17 నాటికి సర్వే పూర్తయిన ఇండ్లు:
- గ్రామీణం: 64,41,183
- పట్టణం: 51,73,166
- మొత్తం: 1,16,14,349

**బ్లాకులు :**
- గ్రామీణం: 52,493
- పట్టణం: 40,408
- మొత్తం: 92,901

**ఎన్యుమరేటర్లు :**
- గ్రామీణం: 47,561
- పట్టణం: 40,246
- మొత్తం: 87,807

**పర్యవేక్షకులు :**
- గ్రామీణం: 4,947
- పట్టణం: 3,841
- మొత్తం: 8,788

జిల్లాల వారీగా సర్వే పురోగతిలో ములుగు (87.1% ), నల్గొండ (81.4%) జిల్లాలు ముందంజలో ఉన్నాయి. జనగాం (77.6%), మంచిర్యాల (74.8%), పెద్దపల్లి (74.3%) తర్వాత వరుసలో ఉన్నాయి. జన సాంద్రత ఎక్కువగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ సిటీలో 38.3% సర్వే పూర్తయింది.

**గ్రేటర్ హైదరాబాద్‌లో జోరుగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే :**

ఇప్పటి వరకు 9,60,656 కుటుంబాల సర్వే పూర్తి చేసింది సిబ్బంది.. సర్వే విధుల్లో మొత్తం 20 వేల మంది ఎన్యుమలేటర్లు పాల్గొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మె-ుత్తం 28 లక్షల 28 వేల కుటుంబాలు ఉన్నాయి. ప్రతి రోజు దాదాపు లక్ష కుటుంబాల సర్వే పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది జీహెచ్ఎంసీ.ఈ రోజు లక్ష 20 వేల కుటుంబాల సర్వే పూర్తి చేసింది సిబ్బంది. ఒక్కో ఇన్యుమరేటర్ రోజుకు 10 నుండి 15 ఇళ్ల సర్వే పూర్తి చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరు ఆరింటిలో ఐదు గ్యారంటీలను అమలు చేశాం : కొండా సురేఖ



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్రెడ్డి లక్ష్యమని తెలంగాణ మంత్రులు కొండా సురేఖ , సీతక్క అన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా హనుమకొండలో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.సోమవారం నిర్వహించే ఈ సభకు సీఎం రేవంత్రెడ్డి హాజరవుతారని చెప్పారు. సభావేదికకు ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంగా పేరు పెట్టామన్నా రు. హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరు ఆరింటిలో ఐదు గ్యారంటీలను అమలు చేశామని కొండా సురేఖ చెప్పారు. హైదరాబాద్ తర్వాత వరంగల్ను అభివృద్ధి చేస్తామని సీఎం చెప్పారన్నారు. వరంగల్లో విమానాశ్రయం ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలిపారు. శతాబ్దాల తర్వాత కులగణన చేపడుతున్నామని.. ఇది సాధారణ విషయం కాదన్నారు. తెలంగాణ వేదికగా దీన్ని నిర్వహించడం చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. రైతుల విషయంలోనూ తమ ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదన్నారు. సంక్షేమం, అభివృద్ధితో ముందుకెళు తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం ఖజానాను దివాళా తీయించిన పరిస్థితుల్లో సీఎం రేవంత్ ధైర్యంగా ముందుకెళ్తున్నారన్నారు.సీతక్క మాట్లాడుతూ మహిళల కు సంబంధించిన ప్రగతి నివేదన సభ ఇది అని చెప్పారు. 22 జిల్లాల్లో ఇందిరా మహిళా భవన్లు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. భారాస ప్రభుత్వం పదేళ్లలో 21 లక్షల మందికే రుణమాఫీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే 23 లక్షల మందికి రుణమాఫీ చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా భారాస అడ్డుకుంటోందని ఆరోపించారు. భారాస, భాజపాకు రాజకీయాలు తప్ప ప్రజా సంక్షేమం పట్టదని ఆక్షేపించారు.

# ర్యాగింగ్ కు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి : మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** ఖమ్మంలో మెడిసిన్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థికి గుండు కొట్టించి ర్యాగింగ్ కు పాల్పడిన ఘటన సంచలనం సృష్టించింది.ఈ ఘటనపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు. ర్యాగింగ్ గురించి సమాచారం అందుకోగానే సంబంధిత ఉన్నతాధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థికి గుండు కొట్టించిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి ర్యాగింగ్‌కు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాల్సింది గా ఆయన అధికారులను ఆదేశించారు.